## TELUGU

| | | | | |
|---|---|---|---|---|
| I | 1103-1K | ప్రాచీన తెలుగు కవిత్వం | CO1 | ప్రాచీన తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ కాలంనాటి భాషా సంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాల పట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు. |
| | | | CO2 | శివకవుల కాలంనాటి మతపరిస్థితులను, భాషా విశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు. |
| | | | CO3 | తిక్కన భారతంనాటి మత, ధార్మిక పరిస్థితులను, తిక్కన కవితాశిల్పాన్ని, నాటకీయతను అవగాహన చేసుకోగలరు. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | CO4 | ఎఱ్ఱన సూక్తివైచిత్రిని, ఇతిహాస కవిత్వంలోని విభిన్న రీతులపట్ల అభిరుచిని పొందగలరు. శ్రీనాథుని కాలం నాటి కవితావిశేషాలను, మొల్ల కవితా విశిష్టతను గుర్తించగలరు. |
| | | | CO5 | తెలుగు పద్యం స్వరూప స్వభావాలను, సాహిత్యాభిరుచిని పెంపొందించుకుంటారు. ప్రాచీన కావ్య భాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషా సామర్థ్యాన్ని రచనల మెళకువలను గ్రహించగలరు. |
| II | 1103-2k | ఆధునిక తెలుగు సాహిత్యం | CO1 | ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని, దాని విశిష్టతను గుర్తిస్తారు. |
| | | | CO2 | సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన వచన కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శలపై అవగాహన పొందుతారు. |
| | | | CO3 | భావకవిత, అభ్యుదయ కవితాలక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు. అస్తిత్వవాద ఉద్యమాలపుట్టుకను, ఆవశ్యకతను గుర్తిస్తారు. |
| | | | CO4 | కథాసాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు. సిద్ధాంతాల ద్వారా కాకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు. |
| | | | CO5 | ఆధునిక తెలుగు కల్పనాసాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ చైతన్యాన్ని పొందుతారు. |
| III | 2103-3k | సృజనాత్మక రచన | CO1 | తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. |
| | | | CO2 | విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజికవ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన 'వర్ణం - పదం - వాక్యా'ల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, వాగ్రూప- లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు. |
| | | | CO3 | భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతో పాటు వినియో గించడం నేర్చుకుంటారు. రచనా, భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించ గలరు. |
| | | | CO4 | ప్రాచీన పద్యరచనతో పాటు ఆధునిక కవిత, కథ, వ్యాసం, మొదలైన సాహిత్య ప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంత విషయాలను నేర్పడంతో పాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు. |
| | | | CO5 | సృజన రంగం, ప్రసారమాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు. అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలరు. |